# ఆస్ట్రేలియాకు వెళ్లని రోహిత్.. ముంబైలో ప్రాక్టీస్ చేస్తున్న హిట్ మ్యాన్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో బోర్డర్ %-%గావస్కర్ ట్రోఫీలో భాగంగా నవంబర్ 22 నుంచి పెర్త్ వేదికగా ప్రారంభమయ్యే తొలి టెస్టుకు.. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో ఆడతాడా లేదా అనే విషయంలో సస్పెన్స్ కొనసాగుతుంది. ఈ సిరీస్ కోసం ఇప్పటికే భారత ఆటగాళ్లు ఆస్ట్రేలియాలో అడుగుపెట్టి ప్రాక్టీస్ ప్రారంభించేశారు. రోహిత్ మాత్రం ఆస్ట్రేలియా వెళ్లలేదని తేలిపోయింది. హిట్ మ్యాన్ ప్రస్తుతం ముంబైలోనే ఉన్నాడు. అతను ముంబై గ్రౌండ్ లో ప్రాక్టీస్ చేస్తున్న ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. పెర్త్ టెస్టుకు జట్టుతో కలిసి ప్రయాణించని రోహిత్ ముంబైలో కష్టపడుతున్నాడు. టీమిండియా కెప్టెన్ బుధవారం (నవంబర్ 13) రిలయన్స్ కార్పోరేట్ పార్క్ లో తీవ్రంగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. మరో వారం రోజుల్లో టెస్ట్ ఉంచుకొని ఆస్ట్రేలియాకు వెళ్లని హిట్ మ్యాన్ తొలి టెస్టుకు దూరమయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. తన భార్య రితిక రెండో బిడ్డకు జన్మనివ్వనున్న నేపథ్యంలో రోహిత్ ఇండియాలోనే ఉంటాడనే టాక్ వినిపిస్తుంది. రోహిత్ మూడో వారంలో జట్టుతో కలుస్తాడని,ఈ నేపథ్యంలో తను తొలి టెస్టుకు దూరం అవుతాడని ఇప్పుడే ప్రకటించలేమని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. రోహిత్ గురించి ఎలాంటి సమాచారం లేదని.. ఒకవేళ రోహిత్ శర్మ తొలి టెస్ట్‌కు దూరమైతే.. అతని గైర్హాజరీలో జస్ప్రీత్ బుమ్రా జట్టుకు నాయకత్వం వహిస్తాడని హెడ్ కోచ్ గంభీర్ ఇప్పటికే తెలిపాడు.న్యూజిలాండ్‌పై భారత్ 3-0తో వైట్‌వాష్ అయిన తర్వాత భారత్ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ గెలవాల్సిన పరిస్థితి. రోహిత్ సేన టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ పోరుకు అర్హత సాధించాలంటే, ఆస్ట్రేలియా పర్యటన చావో రేవో లాంటిది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 5-0 లేదా 4-0 తేడాతో సిరీస్ దక్కించుకుంటే, తప్ప ముందుకెళ్లే దారుల్లేవ్. అలాకాకుండా కంగారూల జట్టు ట్రోఫీని అందుకుంటే.. మనం ఆశలు వదులుకోవాల్సిందే.

# ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్‌కు బాబర్ అజామ్ జెర్సీ.. పాక్ క్రికెటర్‌కు హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే!



**హైదరాబాద్ పెన్ పవర్:** పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ తన గొప్ప మనసు చాటుకున్నాడు. అతను బుధవారం (నవంబర్ 13) గబ్బాలోని ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాకు తన టెస్ట్ జెర్సీని విరాళంగా అందించాడు. బాబర్ ఇచ్చిన ఈ జెర్సీ ఉస్మాన్ ఖవాజా ఫౌండేషన్‌కు వెళ్తుంది. దీని ప్రకారం అక్కడ బాబర్ జెర్సీకి వేలం వేస్తే అక్కడ అతని జెర్సీ విక్రయించబడుతుంది. ఖవాజా ఛారిటీకి విరాళంగా ఇవ్వడంతో ఆస్ట్రేలియన్ ఓపెనర్ సంతోషం వ్యక్తం చేశాడు. బాబర్ సద్భావనకు కృతజ్ఞతలు తెలిపాడు. "బాబర్ చాలా గొప్పవాడు. మేము క్రికెట్ ఆస్ట్రేలియాతో కలిసి ఉన్నప్పుడు.. అతను నాకు మెసేజ్ చేశాడు. 'ఉస్మాన్ నేను ఏదైనా సహాయం చేయగలనా? నేను నా జెర్సీలో ఒకదాన్ని విరాళంగా ఇవ్వాలనుకుంటున్నాను?' అని బాబర్ నాకు మెసేజ్ చేశాడు. ఖచ్చితంగా మీ మద్దతుకు మీ సహాయాన్ని నేను అభినందిస్తున్నాను". అని ఖవాజా రిప్లై ఇచ్చినట్టు చెప్పుకొచ్చాడు. ఖవాజా పాకిస్థాన్ కు చెందినవాడు కావడం విశేషం. ఇటీవలే ఆస్ట్రేలియాపై పాకిస్థాన్ 2-1 తేడాతో వన్డే సిరీస్ గెలుచుకుంది. 22 ఏళ్ళ తర్వాత ఆసీస్ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలవడం విశేషం. బాబర్ అజామ్ ప్రస్తుతం వన్డేల్లో నెంబర్ వన్ బ్యాటర్ గా కొనసాగుతున్నాడు. మరోవైపు ఖవాజా భారత్ తో టెస్ట్ సిరీస్ కు సిద్ధమవుతున్నాడు. ఈ నెల 22 నుంచి జరగనున్న పెర్త్ టెస్టులో ఓపెనర్ గా బరిలోకి దిగనున్నాడు.

# గుజరాత్ టైటాన్స్ బ్యాటింగ్ కోచ్‌గా భారత మాజీ వికెట్ కీపర్



**హైదరాబాద్ పెన్ పవర్:** గుజరాత్ టైటాన్స్ తమ కొత్త అసిస్టెంట్, బ్యాటింగ్ కోచ్ ను ప్రకటించింది. 2025 సీజన్‌కు బ్యాటింగ్ కోచ్ గా భారత మాజీ వికెట్ కీపర్ పార్థివ్ పటేల్‌ను నియమించింది. ఈ విషయాన్ని గుజరాత్ టైటాన్స్ యాజమాన్యం బుధవారం (నవంబర్ 13) ఒక పత్రిక ద్వారా తమ కోచింగ్ స్టాఫ్‌లో పార్థివ్ పటేల్ ను చేర్చుకున్నట్టు అధికారికంగా ధృవీకరించింది. గ్యారీ కిర్‌స్టన్ స్థానంలో పార్థివ్ బౌలింగ్ కోచ్ బాధ్యతలను నిర్వహిస్తాడు. విక్రమ్ సోలంకీ క్రికెట్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నాడు. పార్థివ్ పటేల్ 2020లోనే అన్ని రకాల క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. టీమిండియా తరపున ఈ వికెట్ కీపర్ 25 టెస్టులు, 38 వన్డేలు, రెండు టీ20 మ్యాచ్ లాడాడు. ఐపీఎల్ లో పార్థివ్.. 2008 నుంచి 2019 వరకు ఆరు వేర్వేరు ఫ్రాంచైజీల తరపున ఆడాడు. మొత్తం 139 ఐపీఎల్ మ్యాచ్ ల్లో 13 అర్ధ సెంచరీలతో 2848 పరుగులు చేశాడు. ఈ లీగ్ లో వికెట్ కీపర్‌గా 69 క్యాచ్‌లు,16 స్టంపింగ్‌లు కూడా చేశాడు.ఐపీఎల్ లో గుజరాత్ టైటాన్స్ యంగ్ ప్లేయర్లకు అవకాశమిచ్చింది. 2025 ఐపీఎల్ మెగా ఆక్షన్ కు ముందు నలుగురు ప్లేయర్లను రిటైన్ చేసుకుంది. అంతర్జాతీ సూపర్ స్టార్ టీ20 స్పెషలిస్ట్ రషీద్ ఖాన్ ను తొలి రిటైన్ ప్లేయర్ గా రూ. 18 కోట్ల రూపాయలు ఇచ్చి తీసుకున్నారు. కెప్టెన్ శుభమాన్ గిల్ కు రూ. 16.50 దక్కాయి. సాయి సుదర్శన్ రూ. 8.50 కోట్లు.. రాహుల్ తెవాటియాకు రూ. 4 కోట్లు, షారుక్ ఖాన్ కు రూ 4 కోట్లతో గుజరాత్ జట్టులో కొనసాగనున్నారు.



దిశా పటానీ యొక్క తాజా లుక్: చీరలో స్టైలింగ్‌లో మాస్టర్ క్లాస్

# రాజా సాబ్ బడ్జెట్ కూడా అంతకుమించే..

**హైదరాబాద్ పెన్ పవర్:** టాలీవుడ్ బిగ్గెస్ట్ ఫ్యాన్ ఇండియా సినిమాల్లో ప్రస్తుతం ప్రభాస్ సినిమాలే ఎక్కువగా ఉన్నాయి. ఇక అందులో ప్రతి సినిమా కూడా డిఫరెంట్ జానర్లో రాబోతుండడం విశేషం. ముఖ్యంగా కామెడీ హారర్ బ్యాక్ డ్రాప్ తో రాబోతున్న రాజాసాబ్ సినిమాపై కూడా అంచనాలు మామూలుగా లేవు. తప్పకుండా ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద సరికొత్త సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది అని మేకర్స్ ఇప్పటికే పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేశారు.ఇక రీసెంట్ గా ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ ను విడుదల చేసిన విషయం తెలిసిందే. తప్పకుండా సినిమా కంటెంట్ చాలా పవర్ఫుల్ గా ఉండబోతుంది అని ప్రభాస్ లుక్కుతో ఒక క్లారిటీ అయితే వచ్చేసింది. మారుతి ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఇక పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన మరికొన్ని ఆసక్తికరమైన విషయాలు ఇటీవల వెల్లడించారు.ఈ సినిమాను మొదట లిమిటెడ్ బడ్జెట్ లోనే నిర్మించాలని అనుకున్నారు. కానీ ప్రభాస్ స్థాయికి తగ్గట్టుగా మళ్లీ బడ్జెట్ పెంచాల్సి వచ్చినట్లుగా తెలుస్తోంది. దాదాపు 450 కోట్ల భారీ బడ్జెట్ తోనే ఈ సినిమాను రూపొందిస్తున్నారట. ఇక ఈ సినిమా కోసం ప్రభాస్ ఏకంగా 150 కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ చేస్తున్న సినిమాలన్నీ కూడా మినిమం 350 కోట్ల భారీ బడ్జెట్ తోనే రూపొందుతూ ఉన్నాయి.ఇక రాజా సాబ్ బడ్జెట్ మొదట 200 కోట్ల లోపే ఉండాలని ప్రభాస్ కూడా అనుకున్నాడు. కానీ ప్రాజెక్టు స్పాన్ పెద్దగా ఉండడంతో లెక్క అంతకుమించి పెరిగినట్లు తెలుస్తోంది. ఇక ఈ సినిమాలో గ్రాఫిక్స్ తో పాటు యాక్షన్ సన్నివేశాలు అలాగే డ్రామా కూడా మునుపెన్నడు చూడని విధంగా ఉంటుందని ఇటీవల నిర్మాత విశ్వప్రసాద్ ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు. ప్రభాస్ లుక్ కూడా చాలా కొత్తగా ఉంటుంది అని థియేటర్లో చాలా థ్రిల్లింగ్ గా ఫీలవుతారని ఆయన భరోసా ఇచ్చారు.

ఇక ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే 70 శాతానికి పైగా పూర్తయిందని తెలుస్తోంది. మిగతా పనులన్నిటినీ వీలైనంత త్వరగా పూర్తిచేసి వచ్చే ఏడాది ఏప్రిల్ లో సినిమాలను విడుదల చేయాలని అనుకుంటున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ కు జోడిగా ప్రముఖ గ్లామరస్ హీరోయిన్స్ మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ ప్రత్యేకమైన పాత్రలలో కనిపించబోతున్నారు. అలాగే బాలీవుడ్ స్టార్ నటుడు సంజయ్ దత్ కూడా ఒక స్పెషల్ పాత్రలో నటించబోతున్నట్లుగా తెలుస్తోంది. ఈ సినిమా తప్పకుండా పాన్ ఇండియా రేంజ్ కు తగ్గట్టుగా ఉంటుంది అని మేకర్స్ అయితే ఎంతో నమ్మకంతో ఉన్నారు. మరి సినిమా బాక్సాఫీస్ వద్ద అనుకున్నట్లుగా సక్సెస్ అవుతుందా లేదో చూడాలి.





శ్రీముఖి యొక్క ఫుల్‌సైడ్ పోజ్: గ్లామర్ యొక్క స్ప్లాష్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com